# సత్యాగ్రహం - మూసీ నది పునరుజ్జీవనం – ప్రజలకోసం, ప్రకృతికోసం

మూసీ నది ఒకప్పుడు హైదరాబాద్ జీవనాడి. ప్రస్తుతం కాలుష్యం, ఆక్రమణలు, సహజ ప్రవాహం తగ్గుదల వల్ల దెబ్బతింది. ప్రభుత్వ ప్రతిపాదిత కాంక్రీట్ ఆధారిత రివర్‌ఫ్రంట్ అభివృద్ధి సరైన పరిష్కారం కాదు. ప్రకృతి ఆధారిత, ప్రజాకేంద్రిత నదీ పునరుజ్జీవనం అవసరం.

సమస్య యొక్క మూలం:

మురుగునీరు, పారిశ్రామిక ద్రవ వ్యర్థాలు, ఘన వ్యర్థాలు, ప్రవాహం, చెరువుల విశృంఖల విధ్వంసం, వరద మైదానాల ఆక్రమణ, అధిక కాంక్రీటీకరణ, సహజ ప్రవాహం తగ్గడం—ఇవి అన్నీ నది బేసిన్ స్థాయి సమస్యలు.

ప్రస్తుత విధానం – ప్రమాదాలు:

కాంక్రీట్ గోడలు, కట్టసత్తాలు, వాణిజ్య అభివృద్ధి → వరదల తీవ్రత పెరుగుదల, భూగర్భ జలాల రీచార్జ్ తగ్గుదల, జీవ వైవిధ్యం నష్టం, పేదల స్థాన భ్రంశానికి దారి తీస్తాయి.

ప్రత్యామ్నాయ దృష్టికోణం:

" సజీవ నది – ప్రజల నది" → సహజ ప్రవాహం, స్వచ్ఛ జలం, అందరికీ అందుబాటులో.

హైడ్రాలజీ ఆధారిత ప్రణాళిక:

- వరద మైదానాలకు స్థలం ఇవ్వాలి
- నదిని కుదించకూడదు, సహజ ప్రవాహాన్ని పునరుద్ధరించాలి
- చెరువులు–వాగుల శృంఖల (గొలుసు కట్టు చెరువులు) పునరుద్ధరణ
- నది బేసిన్ స్థాయిలో సమగ్ర ప్రణాళిక

కాలుష్య నియంత్రణ – నేచర్ బేస్డ్ సొల్యూషన్స్:

- కన్‌స్ట్రక్టెడ్ వెట్‌లాండ్స్, బయో-రెమేడియేషన్
- డీసెంట్రలైజ్డ్ సీవేజ్ ట్రీట్మెంట్ (DEWATS)
- చెరువులు, వాగుల ద్వారా సహజ శుద్ధి
- కాలుష్య ప్రవాహాల అడ్డుకట్ట, పునర్వినియోగం

జీవ వైవిధ్య పరిరక్షణ:

- పక్షులు, చేపలు, వన్యప్రాణుల నివాసాల రక్షణ
- వృక్ష సంపద పెంపు, రైపేరియన్ గ్రీన్ బెల్ట్స్
- వలస పక్షులకు తడి భూముల సంరక్షణ

ప్రజా కేంద్రిత అభివృద్ధి:

- పేదల స్థాన భ్రంశం తగ్గింపు, ఇన్-సిటు అప్‌గ్రేడేషన్
- అవసరమైన చోటే సమీప పునరావాసం
- జీవనోపాధి రక్షణ

వారసత్వ పరిరక్షణ:

- చారిత్రక కట్టడాలు, సాంస్కృతిక ప్రదేశాల సంరక్షణ
- నది–నగర వారసత్వ అనుసంధానం

ఎకో ఫ్రెండ్లీ రీక్రియేషన్ (బ్లూ-గ్రీన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్):

- పచ్చని తీరాలు, వాక్‌వేలు, సైకిల్ ట్రాక్‌లు
- సహజ పదార్థాలతో తక్కువ నిర్మాణం
- ఓపెన్ స్పేస్‌లు, కమ్యూనిటీ ప్రదేశాలు

వరద నిర్వహణ:

- వరద మైదానాలను ఖాళీగా ఉంచడం
- సహజ నిల్వ వ్యవస్థలు
- ముందస్తు హెచ్చరికలు

ముగింపు: సంబంధిత అధికారులు ప్రాజెక్టుకు సంబంధించిన ముఖ్యమైన నిర్ణయాలు తీసుకునే ముందు పౌర సమాజ నిపుణులతో పారదర్శకంగా సంప్రదింపులు జరిపితే మంచి ఫలితాలు వస్తాయి. మూసీ పునరుజ్జీవనం నిర్మాణ ప్రాజెక్ట్ కాదు—పర్యావరణ, సామాజిక ఉద్యమం.

లక్ష్యం: "స్వచ్ఛమైన, ప్రవహించే, సజీవ మూసీ నది."